భైరవు డా పసికందు నందిపుచ్చుకుంటూ ఆ చిట్టి కళ్ళను తన పెద్ద కళ్ళతో కప్పుతూ—"అది మోళీకి పీడూరుకొన్నా డంటావా? పీడి కూరుక్కు అడు మోళీ కట్టాడంటావా?" అంటూ హాయి గన్నాడు.

.... .... .. .... ....

# మానవునియొక్క హక్కు బేహక్కులు

ఒక దృగ్పథాన్నుంచి చూస్తే రంగడు అన్నివిధాలా మానవుడు. మఱొక దృగ్పథాన్నుంచి వాడే ఆ రంగడే, ఎన్నివిధాల చూచినా పీడు మానవుడా యని అనిపిస్తుంది. రంగని గొంతుక సంకులాగ మోగుతుంది. ఆ గొంతునుండి మదికారం వెలువడుతూ తోడి మానవుని హృదయం కరగించివేసే సన్నివేశంలో రంగడు మనిషి. గొప్ప వ్యక్తి. గొంతు తప్పించి వాణ్ణి తలపోశామా—"కాళ్ళులేవు, చేతుల్లేవు, వాడు ఏమబ్బా" యని సంశయిస్తాం.

పట్నంలో రోడ్డువార భగవంతుడు గడ్డి మొలిపించే జాగా వాని తివాచీ పఱుపు. వానికి రేడియో అంటే ఏమిటో, టాకి అంటే ఏమిటో, మికీమౌసు అంటే ఏమిటో, స్టూడియో హౌసు అంటే ఏమిటో, పోసీ తినే వస్తువుల్లో చపాతీ అంటే ఏమిటో, చక్కెరంటే ఏమిటో కూడా ఎన్నడూ తెలియదు. అస్తమానం ఆకాశంవంక చూస్తూ—"భగవంతుడా! నీవు చాల మంచివాడవు. నీవు మిక్కిలి దయామయుడవు. నిన్ను కొని

యాడుటలో నాకు మరింత వాయి యిచ్చినప్పటికిన్నీ తనియ బోవ" ని ఆ కాంత పర్యంతం వెరగంది పోతాడు. వాణ్ణి చూచినవాడు యెవ్వడూ నాస్తికుడు కానేరడు. భగవంతుడే లేకపోతే ఆ నిరాధారుడు, ఆ పిచ్చి కుంటు, ఇంతకాలం ఆలా జీవించి యుండడమనేది అసంభవమేగా ?

ఒకనాటి అపరాహ్నం కుంభవృష్టిగా వాన కురుస్తోంది. రంగని కాకాశంవంక చూడ్డానిక్కూడా అవకాశం లేకపోయింది. కాని వాని ఆనందం ఆలాగేవుంది. "భగవంతుడా ! దయా మయా ! నీవెంత మంచివాడవు కాకపోతే యీ చక్కని వర్షము కురిపిస్తూన్నావు. నాబట్టలు నావొళ్లు శుభ్రపరుస్తూన్నావే ? నన్ను సృజించడమే కాకుండా నాకెంత యుపకారం గావిస్తూన్నావ" ని చాతక పక్షిలా పరిఢవిల్లిపోయాడు.

నిజంగా కూడా యోజిస్తే కుంభవృష్టిగా కురుస్తూంటే వర్షమనేది చిత్రాతిచిత్రాల్లో విచిత్రమైన విషయము. రాజ మార్గాలమీదబడి, యిండ్లకప్పులమీది దుమ్ము అన్నీ కొట్టుకు పోయి మాంచి శుచిగా, మాంచి శుభ్రంగా నిగనిగలాడుతూ సమస్తం కనిపిస్తుంది.

టపాటపా పడే వర్షంక్రింద టాప్ టైర్ ధగధగలాట నౌకానౌకా మోటార్‌కారు అవతలేదో పని మునిగిపోతూన్నట్టు పరుగెడుతూంది. టైర్ నేలంటడమేలేదు. అంటే 'టోపే' అంగుళ భాగానికి ఏనిమిషమంటితే అనిమేషానే ఆభాగంపైకి తిరిగి వచ్చేలో అఖండ వర్షధారపడి వెనకచక్రం వెనువెంటనే దిమ్మిత సాగా రొచ్చుకొట్టింది వానిమీద. ఇంకా కొంచెం ముందుకుపోగా ఓమేడమీదనుంచి వాడినెత్తిమీదకు బతాయితొక్కలు గిరాటుగా

పడ్డాయి. రంగడు " లెట్ " అన్నాడు. ఆ వెంటనే వాడి కుడి చెంపని తొనపిప్పి దబాటుగా అంటుకుంది. ఇంకా కొంచెం ముందుకుపోగా ఓ వాయువిమానం మీదినుంచి అగ్గికక్కులా ఎక్కువమైన ఎక్షా నెంబరు 1 రంగని ముక్కుల్లోకి వొలకపోయ బడింది. " లెట్ " అని వెంటనే అన్నాడు. వాని రెండు కళ్లు బొ_త్తలడిపోయేటట్టు " బాటల్ బాటమ్ " యొక్క గాజు పెంకులు క_త్తిరించిన పిడుగు ముక్కల్లా పడ్డాయి. రంగడు దాంతో చచ్చేపోయాడు పాపం !

చచ్చిపోయినా కొ_త్తగా నేర్చుకొన్న పదం వదలిపెట్ట కుండా రంగడు దేవుని దగ్గఱకు వెళ్ళి " లెట్ " అన్నాడు. దేవుడు వెంటనే చేతులూ కాళ్ళూ ప్రసాదించి రంగని కొ_త్త శరీరం యావత్తూ భూమ్మీద పడాలనే వూహతో ఒక్క విసురు ఇచ్చాడు. రంగడు భూమ్మీద పడొచ్చా ? పడ్డాడు కాడు. పడక తన రెండు చేతుల్తోనూ దేవునియొక్క రెండు కాళ్ళనూ ఏమాత్రం బాడి కావించుకొన్నా. వెంటనే కడిగివేయ బడుతూ వుంది. కారు కెంతమాత్రం అపరిశుభ్రతలేదు. కారులోవాళ్ళ మీద ఏమాత్రమున్నా మన్నా మశాణం పడకుండా బయలు దేరేముందు కీలు గుడ్డతెరలు. అద్దాంల్లోంచి చూపులు అన్నీ బందోబ_స్తు చేసుకున్నారు. అలాంటి మోటార్లు ఎన్నో వెళ్ళాయి. ఆ వర్షంజోరులో వెంట వెంటనే ఒకదాని వెనక వొకటి.

చూచాడు రంగడు ఆ మోటార్ల చక్రాలు తిరగడం. మోటారు వెనకాల మోటారుగా వెయ్యిమోటార్లు వెళ్ళినట్లు వెళ్ళిపోయినాయి. అలా వర్షం జోరుగానే కురుస్తూంది. వాన నీరుపడే దబదబ. పారే దొడదొడ. తపు మతో గొడగేదు

రస్తా పోడుగుతా ః మోటారు చక్రాలు, అతి తిరిగడంలో అతి తిరగడంలో ఆవానపాటున కెప్పటి కప్పుదే ఎక్కడి కక్కడే శుభ్రపడిపోవడం చూచిచూచి భ్రమరకీటకన్యాయంగా తన శరీర మందు నేలంటి కూర్చున్న భాగంపైకి ఎత్తినాడు. అనగా శరీరం యోగభ్యాసాన్ని పైకి లేవనెత్తినట్టు లేవనెత్తాడు. ఓ అంగుళం అంగుళన్నర ఎత్తు. వెంటనే ఈ బుజాన్ని ఆ బుజాన్ని ఎదుఱొమ్మువి వెన్నెమ్మువి జారిపడిన వానజాలు దిగువ శరీరాన్నికూడా, మట్టు చుట్టేసినట్టు చుట్టేసి మట్టి కడిగేసింది. కాని మళ్ళీ కూర్చునిపోయాడు. అయినప్పటికిన్నీ మళ్ళీ వచ్చే కొత్త మోటారుచక్రం చూచి పైకి లేచిపోయూ వాడు ; క్రమంగా గెంతినట్టైగిరి, ముందుకుసాగి, కూలబడి, మళ్ళీ లేచి, మళ్ళీ సాగిపోయేడు. తుదకు రబ్బరు బొమ్మ కాళ్లు లేవిదీ చేతులులేనిది, కూర్చున్న పాళంగా కుప్పించే రూపం వహించి, వాడు ఆ రంగడు, ఆ మోటార్లు అన్నీ నడచిపోయిన దిక్కు మొగంగా వెళ్ళి వెళ్ళి ఒకానొక పెద్ద భవంతి కాఫొండు ముందు ఆగాడు.

వాన వెలిసిపోయింది. తలుపుతోసుకు లోపలకు వెళ్ళ బోయినాడు. గేటు గుమ్మంలో ముందే వొక కాపలావాడు నిలుచుండి " లోపలకు రారాదు " అన్నాడు. " అదేమిటి ?" అన్నాడు రంగడు. కాపలావాడు మోటార్ను గురించి యడుగు తున్నాడనుకొని " షెవర్లెట్ " అన్నాడు. " భవంతిలోపల "ని అన్నాడు రంగడు. కాపలావాడు విసుగ్గా నిర్లక్ష్యముగా " ఆమ్లెట్ ! కట్లెట్ ! ఫోర్కెట్ !" అన్నాడు. మరిక యడిగితే కాపలావాడు తన్నుతాడన్న భయంకొద్దీ గిరుక్కున వెనక్కి

తిరిగి " లెట్ ! లెట్ ! లెట్ !" అనుకుంటూ రంగడు రస్తా పట్టాడు. రస్తా యప్పటి కప్పుడే బాగా బందబారి వుంది.

రంగని ప్రక్కనే ఓ బస్ నడచిపోతూ ముందుచక్రం బాడి వాని వొంటినిండా పేడనీళ్లు కొట్టినట్టు కొట్టింది. రంగడు "లెట్" అని అఱచాడు. గట్టిగా పట్టుకున్నవాడై "ఓ పరమేశ్వరా ! భూమిమీద బాధపడలేక నీదగ్గరకు వస్తే నన్ను తిరిగి భూమ్మీదకు విసరడ మేమిటి ?" అన్నాడు. "లెట్ యన్నందుకు !" అన్నాడు దేవుడు. "ఈవఱకు లెట్ యన లేదు ఎన్నడూ నీవు. అంచేత మొండిగా సృజించివేశాను. ఈమాటు లెట్ అన్నావు కాళ్ళూ చేతులూ ఇచ్చి విసిరాను" అన్నాడు దేవుడు.

"అయితే షెవర్లెట్, అమ్లెట్, కమ్లెట్, ఛోక్లెటంటూ స్మరించేవాళ్ళ యందఱి వుచ్ఛ ఇలాంటిదేనా ?" అని యడిగాడు రంగడు. "ఆ ! అలా యంటూ వున్నంతసేపూ అలా విసరబడుతూనే వుంటారు నాచేత పునః పునః ఒకరికంటె వొకరు తమలో తాం ఎక్కువ యనుకునేటట్టు. ఇంతకూ లెట్ అన్న శబ్దార్థం నీకు తెలియదు కాబోలు !" రంగడు తనకు తెలియదన్నట్లు మెడ కిటకిట త్రిప్పి, లెంపలు వేసికొన్నాడు— "ఒకానొక మనిషికి టెన్నీసు ఆటలో ఎదిరి మనిషి సరిగా ఆరంభ కందుకం వడ్డించకపోతే 'లెట్' హక్కువుంటుంది. మలిబంతి సరిగా వేయించుకోవచ్చును. ద్విగుణీకృతపు ఫోర్సుతో నావిషయంలోనూ అంతే. ఆ ఆటనే నేనుకూడా ఈలోకంనుంచి ఆడుతూ దిగువ లోకంలోకి నాచేత సరిగా విసరబడలేదని యనుకునేవాళ్ళ కందఱినీ మళ్ళీ మళ్ళీ విసరుతూ వుంటాను.

సరిచేస్తూ" అన్నాడు. ఇంకా అన్నాడిలా "అలా విసరబడక పోతే వారికి సొంత హక్కు లోపించినట్టు నాతో కోపగించి పోరూ? వాళ్ళకు పట్ట పగ్గాలుంటాయా?"

రంగడు నిమీలితనేత్రుడయ్యాడు. "యాదాలావంగా పైశక్తుల తోక పట్టుకు అన్నానేగాని 'లెట్' అని నీచే తిరిగి భూమ్మీదకు విసరబడ్డానికి అనిపుండలేదు. నీవంటే నాకేవిధమైన కోపం ఎన్నడూలేదు. నాకు కాళ్లు లేకపోయినా చేతులు లేక పోయినా వాయి యిచ్చావుగదా యని ఆ వాయినే రెట్టింతలు మూడింతలుగా పెంచి కీర్తిస్తూ నిన్నెప్పుడూ మంచివాణ్ణిగానే గుర్తించి యున్నాను. నాకు లెట్ హక్కూ వద్దు, షెవర్లెట్టు హక్కూ వద్దు, ఆమ్లెట్ హక్కూ వద్దు, కట్లెట్ హక్కూ వద్దు, ఛోక్లెట్ హక్కూ వద్దూ, ఎట్టి హక్కూ వద్దు, ఈ కాళ్ళూ చేతులూ నీవేను. నీపాదాల వేంపేను. నిరంతరం నీముందు సాష్టాంగంగా పడివుండనియ్యి నన్ను ఈవైకుంఠంలో నీసాన్నిధ్యాన్ని!" అని అన్నాడు రంగడు. అలా అంటూ దేవుని కాళ్ళు తన రెండుచేతులా అద్దుకొని వదలక—"ఇదే నాహక్కు. ఇదే నాజన్మహక్కు!" అన్నాడు.

భగవంతుడు సంతోషించి రంగణ్ణి తనలో లీనం గావించు కొని జన్మరహితునిగా చేశాడు.

.... .... .... .... ....

## ఎడదవెలితి

గోదావరీ జీవనదియొక్క అందం ఒయ్యారం ఎన్నిసార్లు ఎన్ని విధాలుగా మారిపోతూ భావాల్ని ఉవ్విళ్ళూరిస్తూ వుంటుందో